ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్
DISTANCE EDUCATION CENTER
ఒకే సంవత్సరంలో 10th, Inter, మరియు Degree పూర్తిచేసుకునే గొప్ప అవకాశం. 100% PASS
INTER GROUPS: M.P.C, BI.P.C, H.E.C, C.E.C, (T.M) & (E.M) AVAILABLE
DEGREE & P.G: B.A (ALL), B.COM (ALL), B.SC (ALL), M.B.A, M.C.A, M.A (ALL), M.SC (ALL)
9908455703, 9550953321

అక్షర విజేత
వరంగల్, హన్మకొండ, జనగామ, మహబూబాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి

SANAGALA CIBIL SOLUTIONS
93908 52581, 98482 85032
SANAGALA SOLUTIONS
Cibil Crif Equifax

Tuesday 29th July 2025 | RNI: TELTEL/2021/81079 | website: www.Vijethadaily.com

# మత్తులో.. యువత చిత్తు..

చిన్నచిన్న అంశాలకే గొడవలు.. కేసులు

- కొన్ని చోట్ల ప్రాణాల మీదకు తెస్తున్న ఘర్షణ
- పోలీసులు దృష్టి పెట్టాలని ప్రజల వేడుకోలు

**ఇటీవల కాలంలో ముఖ్యంగా యువకులు పెడదోవ పడుతున్నారని చెప్పొచ్చు. తెల్లవార్లూ రోడ్లపై మద్యం సేవించి తిరుగుతూ ఘర్షణ పడుతూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ఇందులో కళాశాలలో చదివే విద్యార్థులు మొదలు ఉద్యోగాలు చేసే వారి వరకు ఉన్నారు. మద్యం సేవించడాన్ని సరదాగా తీసుకుంటున్న వీరు అర్ధరాత్రి వరకు ఆ మత్తులో తూలుతూ జీవితాలు పాడు చేసుకుంటున్నారు.**

**అక్షరవిజేత,తరిగొప్పుల :**

బర్త్ డే పార్టీలంటూ హల్చల్ ...

బర్త్ డే పార్టీల పేరిట అలవి కాని పనులు చేయడం జిల్లా కేంద్రాన్ని దాటి పట్టణాలు, మండలాలు, గ్రామాలకూ చేరింది. యువకులు మద్యం సేవించి అర్ధరాత్రి వేళ రోడ్లపై కేక్లు కోయటం.. మద్యం మత్తులో బాణాసంచా కాల్చటం వంటి ఘటనలతో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇదేంటని ఎవరైనా అడిగితే దాడులు చేయడానికీ వెనుకాడటంలేదు. ఇక వివాహాల ఊరేగింపుల్లో అనుమతి లేకుండా డీజేలను వినియోగిస్తూ శబ్ద కాలుష్యానికి కారణమవుతున్నారు. ఈ విషయంలో పోలీసుల సూచనలు సైతం ఖాతరు చేయడం లేదనే విమర్శలున్నాయి. ఇక శివారు ప్రాంతాల్లో మద్యం మత్తులో ఆకతాయిలు చేసే అల్లరి అంతా ఇంతా కాదు. ఆ దారి గుండా భార్యాభర్తలు ద్విచక్ర వాహనంపై కూడా వెళ్లలేని పరిస్థితులు కల్పిస్తున్నారు. అదే విధంగా ఒంటరిగా వెళ్తున్న పురుషులను సైతం అడ్డగించి మద్యం, గంజాయి మత్తులో ఉన్నవారు బెదిరించి దోపిడీ పాల్పడుతున్నారు. అడ్డుచెబితే తీవ్రంగా గాయపరుస్తుండడం కొందరు యువకులు దారి తప్పుతున్న తీరుకు దర్పణం పడుతోంది.





## బహిరంగంగా మద్యం సేవిస్తే చర్యలు తప్పవు

### తరిగొప్పుల ఎస్సై శ్రీదేవి

అక్షరవిజేత,తరిగొప్పుల : బహిరంగంగా మద్యం సేవిస్తే చర్యలు తప్పవని తరిగొప్పుల ఎస్సై శ్రీదేవి తెలిపారు.సోమవారం రహదారి పై, బహిరంగంగా మద్యం సేవిస్తున్న వారికి హెచ్చరిక చేశారు. మరోసారి ఇలాంటివి పునరావృతం అయితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. దుకాణాదారులు కూడా దుకాణాల పక్కన మందు తాగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.బహిరంగంగా మద్యం వల్ల వాహన దారులు భయభ్రాంతులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఆమె వెంట సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టించుకోని తల్లిదండ్రులు..

రోడ్లపై అర్ధరాత్రుళ్లు బర్త్ డే పార్టీలు అంటూ వెళ్తున్న వారిని వారి తల్లిదండ్రులు పట్టించుకోవటం లేదనే విమర్శలు వినపడుతున్నాయి. తెల్లవార్లూ ఇంటికి రాకపోయినా,వారు మద్యం సేవించి వస్తున్నా చూసీ చూడనట్లు వదిలేస్తుండడంతో యువకులు ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారు. తల్లిదండ్రులు ఓ కన్నేసి నియంత్రిస్తే వారి జీవితాన్ని బాగుపర్చిన వారవుతారని చెప్పవచ్చు. అదే విధంగా పోలీసులు సైతం రాత్రిళ్లు పెట్రోలింగ్ పెంచాలని.. తద్వారా తెల్లవార్లూ రోడ్లపై మద్యం మత్తులో తిరిగే ఆకతాయిల ఆగడాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు . జిల్లాలోనీ తరిగొప్పుల మండలం అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన కుటుంబం 12 సంవత్సరాల క్రితం హైద్రాబాద్ కు జీవనోపాధి కోసం వెళ్లగా అతని చిన్న కుమారుడిని బోనాల పండుగ రోజున పిలిచిన స్నేహితులు హత్య చేశారు. మొన్న సూర్యాపేట జిల్లాలో పుట్టినరోజు వేడుకలు చేసుకుంటూ మిత్రుడిని హతమార్చారు. ఖమ్మం లో మద్యం మత్తులో వారి నడుమ ఏ రైల్వే స్టేషన్ పెద్దది అనే అంశంపై వాదన మొదలై వాగ్వాదానికి దారి తీసింది. ఆతర్వాత గొడవ పెద్దదై జరిగిన ఘర్షణలో ఒకరు ప్రాణాలు కోల్పోగా.. ఇంకొకరు జైలు పాలయ్యారు.నెల క్రితం ఇద్దరు స్నేహితుల మధ్య పెట్రోల్ విషయంలో జరిగిన గొడవలో చిన్ననాటి స్నేహితుడనే విషయాన్ని మరిచి పెట్రోల్ పోసి తగులబెట్టాడు. ఒకరి ప్రాణాలు పోవడానికి కారణమైన ఈ ఘర్షణ కూడా మద్యం మత్తులోనే జరిగింది. ఇలాంటి ఘటనలు రాష్ట్ర వ్యాప్తంగా నిత్యం ఎక్కడో అక్కడ జరుగుతున్నాయి.

# టీబి రహిత జిల్లా కి కృషి చేయాలి

### న్యూట్రిషన్ కిట్.. మంచి పోషకాహారం

### క్షయ వ్యాధి గ్రస్థులకు ఉచిత న్యూట్రిషియాన్ కిట్ల పంపిణీ చేసిన కలెక్టర్







అక్షరవిజేత,జనగామ బ్యూరో : టీబి ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా సోమవారం IMA సహకారంతో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ క్షయ వ్యాధి రోగులకు ఉచిత న్యూట్రిషన్ కిట్ల పంపిణీ చేపట్టింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ హాజరై 50 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం ప్రకారం ప్రతి లక్ష మంది జనాభా కి 204 మందికి క్షయ వ్యాధి సోకే అవకాశం ఉంటుందని...మన జిల్లాలో క్రిందట సంవత్సరం 1051 మందిని క్షయ వ్యాధిగ్రస్తులుగా నమోదు అయ్యారన్నారు .ఈ సంవత్సరం ఇప్పటివరకు 361 మందికి క్షయ వ్యాధిగ్రస్తులుగా గుర్తించారని..2025 సంవత్సరం నాటికి క్షయ వ్యాధి రహిత భారతదేశాన్ని చేయుటకు లక్ష్యంలో భాగంగా.. టీబి ముక్త్ భారత్ అభియాన్ క్రింద టీబి సోకే అవకాశం ఉన్న 1,20,000 మందికి గాను 64,261 మందికి క్షయ వ్యాధి పరీక్షలు, X-Ray, NAAT, CyTB పరీక్షలు ద్వారా స్క్రీనింగ్ నిర్వహించడం జరిగిందన్నారు.అందులో 43 మందిని వ్యాధిగ్రస్తులుగా గుర్తించడం జరిగిందన్నారు .క్షయ వ్యాధి చికిత్సకు మంచి మందులతో పాటు మంచి పోషకాహారం కూడా అవసరమని అన్నారు, ఇట్టి న్యూట్రిషన్ కిట్ ద్వారా క్షయ వ్యాధిగ్రస్తులకు మంచి పోషకాహారం లభించి చికిత్సకు ఎంతో సహకారిగా ఉంటుందని తెలిపారు.అలాగే క్షయ వ్యాధిగ్రస్తులు ఆరు నెలలు క్రమం తప్పకుండా చికిత్స తీసుకున్నట్లయితే వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు లేని ఎడల చికిత్సకి లొంగని వ్యాధిగా మారుతుందని అప్పుడు ఈ చికిత్స ఇంకా పని చేయక రోగి ప్రాణానికి ముప్పు వాటిల్లుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో DMHO మల్లిఖార్జున రావు, IMA అధ్యక్షుడు డాక్టర్ బాలాజీ, కార్యదర్శి డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రాజమౌళి, డాక్టర్ లవ కుమార్ రెడ్డి, డాక్టర్ లక్ష్మి నారాయణ, డాక్టర్ శ్రీనివాస్, ప్రోగామ్ అధికారులు డాక్టర్ శ్యామ్, డాక్టర్ కమలహాసన్, డాక్టర్ అశోక్ కుమార్, డాక్టర్ స్వర్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

ప్రొ॥ బి. అనిల్ కుమార్
SNEHITHA PRINTERS
సెల్: 7702866885
స్నేహిత ప్రింటర్స్
ఇంటి. నెం. 2-6, కుమ్మరి వీధి, తరిగొప్పుల, జనగాం, వరంగల్ - 506 224

# డిజిటల్ వేదికలు – ప్రజలకు సాధనమా? నియంత్రణ లేని మాయాజాలమా?





ఇరవై యేళ్ల క్రితం వరకు సమాచార మార్పిడి, వాణిజ్య ప్రచారం, వ్యక్తిగత అభిప్రాయాల వ్యక్తీకరణ వంటి విషయాలన్నీ సాంప్రదాయ మీడియాపై ఆధారపడి ఉండేవి. కానీ 2004లో ఫేస్బుక్ ప్రారంభం నుండి ప్రపంచం మొత్తం ఒక డిజిటల్ గ్రామంలా మారింది. నేడు సోషల్ మీడియా లేనిదే జీవితాన్ని ఊహించలేం. ఫోన్ లో ఉదయం నిద్రలేచే క్షణం నుండి, రాత్రి పడుకునే వరకు – మన జీవితాన్ని సోషల్ మీడియా లైక్, కామెంట్, షేర్, స్టోరీల చుట్టూ ప్రదక్షిణ చేస్తోంది.2025 నాటికి భారత్లో 1 బిలియన్ ఇంటర్నెట్ వినియోగదారులు ఉండనున్నారని TRAI అంచనా వేసింది. ఇందులో సుమారు 80 కోట్ల మంది సోషల్ మీడియా వేదికలను ఉపయోగిస్తున్నారు. సోషల్ మీడియా వలన సాధారణ వ్యక్తికి కూడా స్వరం వినిపించే అవకాశం లభించింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలు తమ సమస్యలను నేరుగా ప్రభుత్వాధికారులకు తెలియజేసే అవకాశం పొందారు. సోషల్ మీడియా వల్ల అధికార, ప్రజల మధ్య దూరం తగ్గింది. ఇది స్వయం ఉపాధికి కొత్త దారులు తెరుస్తోంది. మహిళలు తమ చిన్న తరహా వ్యాపారాలను ఇన్స్టాగ్రామ్ లేదా ఫేస్బుక్ ద్వారా నడిపిస్తున్నారు. దీని వల్ల వారి ఆర్థిక స్వాతంత్ర్యం పెరిగింది.సామాజిక అంశాలపై ప్రజల చైతన్యం పెరగడం, ప్రభుత్వ విధానాలపై చర్చలు జరగడం, అభిప్రాయాల స్వేచ్ఛ పెరగడం వంటి పలు అంశాల్లో సోషల్ మీడియా సానుకూల మార్పులకు దోహదపడుతోంది.సోషల్ మీడియా వాస్తవ సంబంధాలపై తీవ్రమైన ప్రభావం చూపుతోంది. ఒకవైపు ఇంట్లో ఉన్న వారు నేరుగా మాట్లాడకుండా వాట్సాప్ లేదా మెసేజ్ ద్వారా కమ్యూనికేషన్ చేయడం ఓ నూతన నైపుణ్యం కాకుండా...ఒక ప్రమాదకర మార్పుగా మారుతోంది.సోషల్ మీడియా మానవ సంబంధాలను మాయాజాలంలో ఊహించుకునేలా చేస్తోంది. ఫోన్లో నిద్రలేచే సెకన్లలో మొదలయ్యే స్క్రోలింగ్ సమాజాన్ని సామాన్య స్పందనల నుంచి దూరంగా తీసుకెళ్తోంది. సోషల్ మీడియా అసలు వ్యక్తిత్వాన్ని కాదు, ఒక ఫిల్టర్ చేసిన బొమ్మను ప్రదర్శించే వేదికగా మారింది. వాస్తవిక జీవితం కన్నా తప్పుడు జీవితాన్ని చూపించాలన్న మోహం యువతలో ఎక్కువైపోయింది. ఇది వారిలో అసంతృప్తి, అసలైన జీవనానుభూతి లేని ఖాళీని పెంచుతోంది, సైబర్,సోషల్ షేమింగ్, ఒకరిపై అప్రకటిత దుష్ప్రచారాలు – ఇవన్నీ వ్యక్తిగత గౌరవాన్ని భంగపరిచే స్థాయికి చేరుతున్నాయి. ఎంతో మంది యువతులు, పిల్లలు ఈ పీడనల వల్ల చదువు, ఉద్యోగం, సంబంధాలు అన్నింటినీ వదిలి ఒంటరితనంలోకి వెళ్తున్నారు. ఈ సమస్యలు చాలా మందికి తెలియకపోయినా, తలచుకుంటే హృదయాన్ని కలిచివేస్తాయి.విద్యా రంగం మీద సోషల్ మీడియా ప్రభావం వలన విద్యార్థులు తమ ప్రతిభ కన్నా "వీడియోలు ఎన్ని వ్యూస్ వచ్చాయో" చూసే అలవాటుకు బానిసలయ్యారు. ఇది వారిలో స్వీయ గౌరవాన్ని తక్కువ చేస్తోంది. అంతేకాదు, కొంతమంది మిమిక్రీ, ఫన్నీ వీడియోలు, రీల్స్ చేసే యూట్యూబర్‌లను ఫాలో అవుతూ అసలు విద్యను నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇది విద్యా విలువలను తక్కువ చేస్తోంది.మరోవైపు, బోధన వృత్తికి కూడా మానసిక ఒత్తిడి పెరిగింది. ఆన్లైన్ క్లాసుల కోసం తమ కెమెరా ముందు నిరంతరం మాట్లాడే ఉపాధ్యాయులకు "డిజిటల్ థాకటం" అనే సైకాలజీ టర్మ్ కూడా పరిచయం అయింది.మనిషి యొక్క మానసిక ఆరోగ్యం – అతని జీవిత నాణ్యతను నిర్ణయించే ముఖ్యమైన అంశం. కానీ సోషల్ మీడియా వల్ల యువతలో అతిగా సమాజాన్ని పోల్చుకునే అలవాటు, లైక్స్ మీద ఆధారపడే ఆనందం, అసలైన జీవనానికి దూరమైన ఊహ ప్రపంచం పెరిగిపోతున్నాయి. ఈ కారణంగా అనేక అధ్యయనాలు సోషల్ మీడియా వాడకం వల్ల డిప్రెషన్, ఆత్మహత్య ప్రయత్నాలు, ఒత్తిడి పెరిగినట్టు చెబుతున్నాయి.అమెరికా సైకాలజికల్ అసోసియేషన్ 2023లో తెలిపిన దాని ప్రకారం, రోజుకు 3 గంటలకు పైగా సోషల్ మీడియా వాడే వ్యక్తుల్లో అతినీలి భావోద్వేగాలు, భయాలు, అసంతృప్తి అధికంగా ఉంటాయి. భారతదేశంలో కూడా మనోరంజన్ పేరు మీద ఎంతోమంది నిరాశగా, ఒంటరిగా మారుతున్నారు. "ఎవరికీ నచ్చలేకపోతే నేను విలువలేనివాడినేనా?" అన్న భావన చాలా మంది యువతలో ఏర్పడుతోంది.అలాగే, సెల్ఫ్ ఇమేజ్ డిసార్డర్ అనే కొత్త సమస్య – "నేను ఫోటోలో చక్కగా లేనట్లేనా?" అనే డౌటు నుంచి జనంలోకి వెళ్లాలన్న నైతిక ధైర్యం పోవడమే కాక, తప్పుడు ఆలోచనల బారిన పడుతున్నారు. ఇది వారిని అనేక రకాల మానసిక రుగ్మతలకు గురిచేస్తోంది.ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో సోషల్ మీడియా దుష్ప్రభావాల్ని ఎదుర్కోవాలంటే, వ్యక్తిగత, సామాజిక, చట్టపరమైన పరంగా సంస్కరణలు అవసరం. ప్రతి ఒక్క పౌరుడు – ఓ డిజిటల్ పౌరుడిగా తన పాత్రను బాధ్యతగా నిర్వర్తించాలి. పాఠశాల స్థాయిలోనే "డిజిటల్ లిటరసీ" అనే కొత్త సబ్జెక్ట్ ప్రవేశపెట్టాలి. ఇందులో ఎలా సమాచారాన్ని విశ్లేషించాలి, ఫేక్ న్యూస్‌ను ఎలా గుర్తించాలి, ప్రైవసీ ఎలా కాపాడాలి వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి.రెండవది, సోషల్ మీడియా కంపెనీలు తగిన నియంత్రణలో ఉండాలి. ఫేక్ అకౌంట్లపై వెంటనే చర్యలు తీసుకోవడం, హింసను ప్రేరేపించే కంటెంట్‌ను తొలగించడం వంటి చర్యలు పాలన సులభతరం చేస్తాయి. భారతదేశంలో ఇప్పటికే IT Rules 2021 అమలులో ఉన్నా – వాటిని మరింత గణనీయంగా అమలు చేయాలి.ఇంకా, ప్రెస్ కౌన్సిల్ లేదా సోషల్ మీడియా ట్రిబ్యునల్ లాంటి సంస్థలు ఏర్పడితే – బాధితులకు న్యాయం అందించే మార్గాలు వేగవంతమవుతాయి. ఇది బాధ్యతాయుత సోషల్ మీడియా వాడకానికి దోహదపడుతుంది.ప్రత్యేకించి, ప్రజలు తమ స్వంత ఆలోచనను పోస్ట్ చేసే ముందు తార్కికంగా పరిశీలించాలి. "ఏది నిజం? ఏది దుష్ప్రచారం?" అన్నది తెలుసుకునే ధోరణి పెరిగితే, సోషల్ మీడియా ఒక అద్భుత సాధనంగా మారుతుంది.సోషల్ మీడియా అనేది ఒక సాధనమే, అది ఎలా వాడతామన్నదే ముఖ్యం. మనకు ఇది తెలియజేసే విషయాలన్నీ నిజమై ఉండకపోవచ్చు; మనం చెప్పే విషయాలన్నీ సమాజానికి మంచినే చేస్తాయని కూడా గ్యారంటీ లేదు. కాబట్టి, దీనిని వాడేటప్పుడు వివేచన, బాధ్యత, నైతికత అనేవి అవసరం.ఇది ఓ అద్భుత అవకాశాల వేదిక. నేడు నలుగురికి తెలియని యువకుడు కూడా టాలెంట్ చూపించి లక్షలాది మందికి ఆదర్శంగా నిలుస్తున్న ఉదాహరణలు చాలానే ఉన్నాయి. ఇదే సమయంలో, తప్పుడు సమాచారం, అసంబద్ధ పోస్ట్‌లు ద్వారా జీవితాలు నాశనమవుతున్న ఘటనలు కూడా మనకు తెలుసు."మీరు సోషల్ మీడియాను వాడుతున్నారా? లేక అది మిమ్మల్ని వాడుకుంటోందా?"

ఇప్ప.శిరీష
బి.ఎడ్



## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంకోసం ఇసుక, మోరం అనుమతులు ఇవ్వాలి

### కలెక్టర్ ను కలిసిన అర్జుల సుధాకర్ రెడ్డి

అక్షరవిజేత,తరిగొప్పుల : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో తరిగొప్పుల మండలంలో ఇంటి నిర్మాణం కోసం ఇసుక మరియు మొరంకు తిప్పలు తప్పడం లేదు లబ్ధిదారులు సంబంధిత అధికారుల చుట్టూ ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కూడా అధికారులు స్పందించడం లేదు. గృహ నిర్మాణం చేయాలంటే ఇసుక, మరియు మొరం తప్పనిసరి, అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగిన అనుమతులు ఇవ్వడం లేదంటూ ఇట్టి విషయాన్ని మండలంలోని ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు ఇట్టి విషయాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకులైన అర్జుల సుధాకర్ రెడ్డికి దృష్టికి తీసుకువెళ్లగా వారు వెంటనే స్పందించి సోమవారం రోజున జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ కు కలిసి ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో తరిగొప్పుల మండలంలోని లబ్ధిదారులు పడుతున్న అవస్థల గురించి కలెక్టర్ కి వివరించగా వారు వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వారికి అనుమతులు ఇవ్వాలని దగ్గరలో ఉన్న సిద్దిపేట జిల్లాలోని దూల్మిట్ట లో ఇసుక తీసుకువచ్చి ఇంటి నిర్మాణం చేసుకోవాలని వారు సూచించారని సుధాకర్ రెడ్డి తెలిపారు.తమ సమస్యను వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేసినందుకు తరిగొప్పుల మండల పరిధిలోనీ లబ్ధి దారులు సుధాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## మండల విద్యావనరుల కేంద్రాన్ని సందర్శించిన జిల్లా విద్యాశాఖ హనుమకొండ నోడల్ అధికారి



అక్షరవిజేత, పరకాల/హనుమకొండ :

హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలో శనివారం రోజున జిల్లా విద్యాశాఖ హనుమకొండ నోడల్ అధికారి, సీఎంఓ, ఐ ఈ డి-కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి, పరకాల మండల విద్యావనరుల కేంద్రాన్ని సందర్శించారు. డ్రాప్ బాక్స్ స్టూడెంట్స్ క్లియరెన్స్, యూనిఫార్మ్స్ రికార్డ్స్ తనిఖీ చేసినారు. పరకాల అర్బన్ పరిధిలోని, మెప్మా అద్వర్యంలో కుట్టబడిన రెండవ జత యూనిఫామ్స్ ని ప్రధానోపాధ్యాయులకు డిస్ట్రిబ్యూషన్ చేసినారు. అట్లాగే ప్రాథమికోన్నత పాఠశాల, మల్లక్కపేట ను సందర్శించి రికార్డ్స్ తనిఖీ చేసి తగు సూచనలు చేసినారు. అట్లాగే సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ పాఠశాలను సందర్శించి ప్రహరీ క్లబ్ కమిటీ ఫామేషన్ చేసి, ప్రహరీ క్లబ్ కమిటీ ఉద్దేశ్యం, గొప్పదనం, విధి విధానాలను తెలియజేశారు.వీరి వెంట మండల విద్యాశాఖాధికారి, పరకాల రమాదేవి కూడా ఉన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మండల విద్యా వనరుల సిబ్బంది తోపాటు కాంప్లెక్స్ సి.అర్.పి లు పాల్గొన్నారు.